సంపుటి :02 సంచిక :223 పేజీలు :06 వెల ₹5

అక్షర దర్బార్

www.aksharadarbar.com Voice of the people

శుక్రవారం 31, అక్టోబర్ 2025

## అనుమానస్పద స్థితిలో పలిమెల సెక్షన్ ఆఫీసర్ మృతి..?



- ఉన్నతాధికారుల ఒత్తిళ్లతో మృతి చెందినట్లుగా ప్రచారం
- డెడ్ బాడీ పోస్ట్ మార్టం కోసం మహదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు
- ఇది ముమ్మాటికీ ఉన్నతాధికారుల హత్యేనంటూ ప్రజా సంఘాల ఆరోపణ

05




**కాకతీయుల శిల్ప సంపద అద్భుతం**

ప్రిన్సిపల్ జిల్లా జడ్జ్ చిట్టూరి రమేష్ బాబు

- పంట కోల్పోయిన రైతులకు రూ.10 వేల ఆర్థిక సాయం
- నిరాశ్రయులకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తాం
- అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లాలి.. నివేదికలు సిద్ధం చేయాలి
- శాశ్వతప్రాదిపకన  పరిష్కారాలు ఆలోచించాలి
- హనుమకొండ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ముంపు బాధితులతో మాట్లాడి అండగా ఉంటామని హామీ

02

# ఇండ్లు మునిగినోళ్లకు రూ.15 వేలు





మొంథా తుఫాన్ ధాటికి రాష్ట్రంలోని 12 జిల్లాల్లో ఏర్పడిన నష్టంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. వరద ముంపునకు గురై ఇండ్లు కోల్పోయిన ఒక్కో కుటుంబానికి రూ. 15 వేల చొప్పున తక్షణ ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 10 వేల పరిహారం అందజేస్తామని వెల్లడించారు. శుక్రవారం ఆయన హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి, బాధితులతో మాట్లాడారు. నష్టాన్ని అంచనా వేసి, శాశ్వత ప్రాతిపదికన పరిష్కారాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

- అక్షర దర్బార్, ప్రధాన ప్రతినిధి



## మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం

- రాజ్‌భవన్‌లో కార్యక్రమం
- హాజరైన సీఎం రేవంత్, పలువురు మంత్రులు

04



## మావోయిస్టుల నిర్మూలన సాధ్యం కాదు

- కేంద్ర హోం మంత్రి అమిత్ షా కోరిక నెరవరదు
- పార్టీలో నమ్మక ద్రోహులు ఉన్నది వాస్తవమే
- ఆయుధాలు అప్పగించి లొంగిపోయిన వారిని సమర్థించను
- మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ మాజీ సభ్యుడు చంద్రన్న

04

# దళితులంటే మంత్రి శ్రీధర్ బాబుకి భయమెందుకు..?

***బీఆర్ఎస్ నాయుకులు రామిళ్ల కిరణ్, చిట్యాల సమ్మయ్య**




అక్షర దర్బార్, కాటారం:మంథని నియోజకవర్గంలోని దళితులంటే తెలంగాణ ఐటీ మినిష్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు భయమెందుకని బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ రామిళ్ల కిరణ్, చిట్యాల సమ్మయ్యలు ప్రశ్నించారు.దళిత బంధు నిధులు విడుదల చేయాలని కోరుతు దళిత బంధు సాధన సమితి ఆధ్వర్యంలో మినిష్టర్ ఇళ్ళు ముట్టడికి పిలుపునివ్వగా శుక్రవారం తెల్లవారుజామున పోలీసులు లబ్ధిదారులను ముందస్తు అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా రామిళ్ల కిరణ్, చిట్యాల సమ్మయ్యలు మాట్లాడుతూ మంథని నియోజకవర్గ దళితులపై దుద్దిల్ల శ్రీధర్ బాబుకి ఎలాంటి ప్రేమ లేదని ఈ అరెస్ట్ లతో మరోసారి రుజువయ్యిందని ఎద్దేవ చేశారు.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన అభయ హస్తం ఇవ్వల్సింది పోయి గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన దళిత బంధు అకౌంట్లను ఫ్రిజ్ చేపించి దళితులను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది,దుద్దిల్ల శ్రీధర్ బాబుదని విమర్శించారు.శ్రీధర్ బాబు సహచర మంత్రయిన మల్లు భట్టి విక్రమార్క తన నియోజకవర్గంలోని దళితులకు దళిత బంధు నిధులు ఇప్పించారని గుర్తుచేశారు.కాటారం సబ్ డివిజన్ పరిధిలోని ఆయా మండలాల్లో అక్రమంగా అరెస్టు చేసిన దళిత బందు సాధన సమితి సభ్యులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# గంజాయి సేవిస్తున్న ముగ్గురు యువకుల అరెస్ట్

అక్షర దర్బార్, కాటారం: ఎడపల్లి సమీపంలో గంజాయి సేవిస్తున్న ముగ్గురు యువకులను పట్టుకున్నట్లు మహదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. మహదేవపూర్, ఎడపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాలకు చెందిన కూనారపు రంజిత్ కుమార్, దెబ్బ రాజ్ కుమార్, శీలం పూర్ణచందర్ శుక్రవారం ఎడపల్లి దగ్గర గంజాయి సేవిస్తుండగా పోలీసులు దాడి చేశారు. పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించిన వారిని పట్టుకుని విచారించగా, గంజాయి సేవిస్తున్నట్లు అంగీకరించారు. అదేవిధంగా, గంజాయి అలవాటు ఉన్నవారికి విక్రయిస్తున్నట్లు కూడా ఒప్పుకున్నారని సీఐ తెలిపారు. వారి వద్ద నుండి 150 గ్రాముల గంజాయి, ఒక బైక్ ను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు.





# ఇండ్లు మునిగినోళ్లకు రూ.15 వేలు

- పంట కోల్పోయిన రైతులకు రూ.10 వేల ఆర్థిక సాయం
- నిరాశ్రయులకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తాం
- అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లాలి.. నివేదికలు సిద్ధం చేయాలి
- శాశ్వతప్రాదిపకన పరిష్కారాలు ఆలోచించాలి
- హనుమకొండ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి
- ముంపు బాధితులతో మాట్లాడి అండగా ఉంటామని హామీ

అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి: మొంథా తుఫాన్ ప్రభావంతో ఇండ్లు మునిగిన ఒక్కో కుటుంబానికి రూ.15 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ప్రకటించారు. శుక్రవారం ఆయన మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి హెలికాప్టర్లో హనుమకొండ, వరంగల్ లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియా సర్వే నిర్వహించారు. అనంతరం హనుమకొండలో దిగిన ముఖ్యమంత్రి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే నాయిని రాజేందర్రెడ్డితో కలిసి హనుమకొండలో పర్యటించారు. సమ్మయ్యనగర్, కాపువాడ, పోతననగర్ లో వరద ప్రభావిత ప్రాంతాలను, దెబ్బతిన్న నాలాలు, రోడ్లను పరిశీలించారు. వరదల దెబ్బకు సర్వం కోల్పోయిన బాధితులను పరామర్శించారు. బాధితులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. ఆ తర్వాత హనుమకొండ కలెక్టరేట్లో అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. వరద వెనక్కి వెళ్లిన ప్రాంతాల్లో ముమ్మరంగా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని సూచించారు. వరద ప్రభావంతో ఎక్కడైనా ప్రాణ నష్టం జరిగితే రూ.5 లక్షల చొప్పున పరిహారం అందిస్తామన్నారు. పంటనష్టం, పశు సంపద నష్టపోయిన వారికి కూడా పరిహారం అందిస్తామన్నారు. పంటలను కోల్పోయిన రైతులకు ఎకరానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేస్తామని వెల్లడించారు. పంటల్లో ఇసుక మేటలు పేరుకున్న రైతులను ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇళ్లు కోల్పోయి నిరాశ్రయులైన వారిని గుర్తించి, వారికి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. యంత్రాంగమంతా క్షేత్ర స్థాయిలో పర్యటించి పూర్తిస్థాయి నష్టాన్ని అంచనా వేయాలని ఆదేశించారు. ప్రాణనష్టం, పంటనష్టం, పశుసంపద, అన్ని శాఖలకు సంబంధించి ఇన్ఫ్రాస్ట్రక్చర్ నష్టానికి సంబంధించి నివేదికలు తెప్పించుకోవాలని సూచించారు. వాతావరణ మార్పుల కారణంగా





ముంపు ప్రాంతాలను పరిశీలిస్తున్న సీఎం

క్లౌడ్ బరస్ట్ అనేది నిత్యకృత్యమైందని పేర్కొన్నారు. సమస్యలకు తాత్కాలిక పరిష్కారం కాకుండా, శాశ్వత ప్రాతిపదికన పరిష్కార మార్గాలను ఆలోచించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం ధనిక రాష్ట్రమని వదిలేస్తే కుదరదని, మంత్రులు, కలెక్టర్లు క్షేత్రస్థాయిలోకి వెళ్లి మరీ నివేదికలు రెడీ చేయాలని తేల్చిచెప్పారు. కలెక్టర్లు సైతం క్షేత్రస్థాయిలోకి వెళ్లాల్సిందేనని స్పష్టం చేశారు. అవసరమైతే ప్రజాప్రతినిధుల నుంచి కూడా నియోజకవర్గాలకు సంబంధించిన నివేదికలు తీసుకోవాలని సూచించారు.


## - ఉపేక్షించొద్దు

తుఫాను దెబ్బకు రాష్ట్రవ్యాప్తంగా 12 జిల్లాల్లో తీవ్ర నష్టం జరిగిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులను పైసా పైసా రాబట్టుకుంటామన్నారు. కేంద్రం నుంచి నిధులు రాబట్టకునే విషయంలో ఎలాంటి రాజీ లేదన్నారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. యుద్ధప్రాతిపదికన నాలాల కబ్జాలను తొలగించాల్సిందేనని ఆదేశించారు. కబ్జాకు పాల్పడిన వారు ఎంతటివారైనా ఉపేక్షించొద్దని ఆదేశించారు. పది మంది చేసిన కబ్జా పది వేల మందికి నష్టం చేయొద్దన్నారు. స్మార్ట్ సిటీలో చేయాల్సిన పనులపై ప్రత్యేక నివేదిక తయారు చేయాలన్నారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలకు ప్రభుత్వం వెనకాడబోదని అన్నారు. వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ బండ ప్రకాష్, నగర మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, సత్యశారద, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజుపాయ్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.



# సీఎంకు ఘన స్వాగతం

అక్షరదర్బార్, హనుమకొండ: హనుమకొండ సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు శుక్రవారం హెలికాప్టర్ లో చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తదితరులు ఘన స్వాగతం పలికారు. ఆర్ట్స్ కళాశాల మైదానానికి చేరుకున్న ముఖ్యమంత్రి, మంత్రులకు స్వాగతం పలికిన వారిలో కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, తదితరులు ఉన్నారు. మర్యాదపూర్వకంగా సీఎంను కలిసి పుష్ప గుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికారు. హెలికాప్టర్ ద్వారా నగరంలోని పలు ప్రాంతాలను సీ ఎం ఏరియల్ సర్వే చేశారు. ఆర్ట్స్ కళాశాల మైదానం నుంచి ప్రత్యేక వాహనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, ఎంపీ, ఎమ్మెల్యేలు వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించేందుకు బయలుదేరారు.




# ఎంపీడీఓకు ఎమ్మెల్యే సన్మానం..

**ఆయన సేవలను స్మరించిన అధికారులు**

అక్షర దర్బార్, పరకాల: పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా సేవలందించిన పెద్ది ఆంజనేయులు పదవీ విరమణ పొందిన సందర్భంగా నిర్వహించిన ఉద్యోగ విరమణ అభినందన సన్మాన సభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంజనేయులు ప్రభుత్వ సేవలో ఉన్నంత కాలం ప్రజలకు, అభివృద్ధి కార్యక్రమాలకు అంకితభావంతో సేవలందించారని కొనియాడారు.

# ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య..

అక్షర దర్బార్, దుగ్గొండి: కాలేజీకి వెళ్ళమని తల్లిదండ్రులు మందలించడంతో ఓ విద్యార్థి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం గుడ్డెలుగులపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన చెల్పూరి మంజుల – అశోక్ ల కుమారుడు గణేష్ హనుమకొండ లోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఇటీవల సెలవుల నిమిత్తం ఇంటికి వచ్చినట్లు తెలుస్తోంది. మరలా కాలేజీకి వెళ్లలేదు. ఈ క్రమంలో చదువుకోవాలని, కాలేజీకి వెళ్లాలని తల్లిదండ్రులు మందలించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కాలేజీ కి వెళ్లడం ఇష్టం లేని గణేష్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఉన్నత విద్యలు అభ్యసించి భవిష్యత్తులో తల్లిదండ్రుల బాగోగులు చూసుకుంటాడని భావించిన కన్న కొడుకు విగత జీవిగా ఉండటంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరు అవుతున్నారు. కొడుకు మృతదేహం వద్ద ఆ తల్లిదండ్రుల ఆర్తనాదాలు చూసిన వారిని సైతం కంటతడి పెట్టించాయి.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

అక్షర దర్బార్, దుగ్గొండి: మండలంలోని పొనకల్ గ్రామానికి చెందిన కాంగ్రెసు పార్టీ సీనియర్ కార్యకర్త శ్రీ కందుకూరి లింగమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించిన గ్రామ కాంగ్రెసు నాయకులు రూ.10,000 ఆర్థిక సాయం అందజేశారు. అలాగే, 50 కిలోల బియ్యంను కూడా అందించారు. కార్యక్రమం పొనకల్ గ్రామ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు బండి శ్రీనివాస్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెసు యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగం శివాజీ, దుగ్గొండి మండల పార్టీ ప్రచార కార్యదర్శి కూరతోట సురేష్, మండల యూత్ అధ్యక్షుడు కొత్తకొండ రవివర్మ, సీనియర్



నాయకులు బుస్సారి తిరుపతి, బోగి సాంబయ్య, కొత్తకొండ చంద్ర మొగిలి, రాజేశ్వర్ రావు, రాజేందర్, రమేష్, మమత, సుజాత, బండి గవాస్కర్, కుమార్ పాల్గొన్నారు.

అక్షర దర్బార్ Voice of the people
www.aksharadarbar.com
శుక్రవారం
31.10.2025




భూపాలపల్లి జిల్లా కేంద్రంలో..


పరకాలలో రేవూరి నివాళి


హన్మకొండలో ఎమ్మెల్యే నివాళి..

# ఇందిరా, సర్దార్ పటేల్ కు ఘన నివాళులు..

## ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయం

### పరకాల ఎమ్మెల్యే రేవూరి

అక్షర దర్బార్, పరకాల: శుక్రవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు భారత ఉక్కు మహిళ, భారతదేశ మొట్టమొదటి మహిళ ప్రధాని, భారతరత్న ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ అభివృద్ధి, ఐక్యత, సామాజిక న్యాయం కోసం జీవితాన్ని అర్పించిన మహానేత ఇందిరా గాంధీ సేవలను స్మరించుకున్నారు. ఆమె చూపిన మార్గదర్శనం ఇప్పటికీ దేశ ప్రజలకు ప్రేరణగా నిలుస్తోందని అన్నారు. సమాజంలో సమానత్వం, మహిళా సాధికారతకు మార్గదర్శకురాలిగా నిలిచారు అని,దేశ ప్రజల హక్కుల కోసం చివరి వరకూ పోరాడిన నాయకురాలు ఇందిరా గాంధీ అన్నారు.

## సర్దార్ పటేల్ స్ఫూర్తితో ఐక్యతకు కృషి చేయాలి

### – కలెక్టర్ రాహుల్ శర్మ

అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైం: దేశ సమగ్రతను కాపాడుతూ భిన్నత్వంలో ఐక్యతకు ప్రతీకగా నిలవాలని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా శుక్రవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన “రన్ ఫర్ యూనిటీ” కార్యక్రమంలో ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి పాల్గొని రన్‌ను ప్రారంభించారు. దేశ ఏకీకరణలో సర్దార్ పటేల్ పాత్ర అపూర్వమని, ఆయన స్ఫూర్తి దేశ యువతకు మార్గదర్శకమని కలెక్టర్ పేర్కొన్నారు. ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ పటేల్ దేశ ఐక్యతకు ప్రతీక అని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు ఎస్పీ నరేష్, డీఎస్పీ సంపత్ రావు, జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి రఘు, పోలీసు అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన ఎమ్మెల్యే నాయిని

అక్షర దర్బార్, హనుమకొండ: భారత దేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి మరియు దేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణతో కలిసి ఇద్దరు మహానేతల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, “ఇందిరా గాంధీ మహిళా శక్తికి మార్గదర్శి. పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి అనేక చట్టాలు తెచ్చి సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేశారు. వారి సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయి” అన్నారు.

## పేదల అభ్యున్నతికి కృషి చేసిన ధీరవనిత ఇందిరాగాంధీ : దూదిపాల బుచ్చిరెడ్డి

అక్షర దర్బార్, శాయంపేట: భారత తొలి మహిళా ప్రధానిగా అనేక సంస్కరణలు అమలు చేసి పేదల అభ్యున్నతికి కృషి చేసిన ధీరవనిత ఇందిరాగాంధీ అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం దివంగత ప్రధాన మంత్రి, ఉక్కు మహిళ ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

## సర్దార్ పటేల్ కు ఘన నివాళి..

స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని సంస్థానాలను ఏకం చేసి భారతదేశాన్ని ఐక్యంగా నిలిపిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని బుచ్చిరెడ్డి అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన జయంతి వేడుకల సందర్భంగా పటేల్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుజ్జన్న, చిందం రవి, రఫీ, వరదరాజు, కటయ్య, రాజేందర్, సదయ్య, బాసని రవి, మార్కండేయ, చిరంజీవి, రంగు బాబు తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాలలో రన్ ఫర్ యూనిటీ

అక్షర దర్బార్, చిట్యాల : సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా, చిట్యాల మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా, చిట్యాల ఎస్సై టు హేమలత, ఎస్సై 3 ఈశ్వరయ్యలు ఈ కార్యక్రమం సందర్భంగా యువతను ఉద్దేశించి ప్రసంగించారు. సర్దార్ పటేల్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని దేశ ఐక్యతను కాపాడాల్సిన బాధ్యత యువతపై ఉందని వారు నొక్కి చెప్పారు.

## మొగుళ్లపల్లిలో 2కే రన్

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ సమైక్యత దినోత్సవం పురస్కరించుకొని మొగలపల్లి ఎస్ఐ బి.అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన 2కే రన్ లో విజేతలకు ఎస్సై బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ రఫీ పిడిసిల్ల తాజా మాజీ సర్పంచ్ నైనాకంటి ప్రభాకర్ రెడ్డి బిజెపి నాయకులు మోరే రవీందర్ రెడ్డి బిజెపి మండల అధ్యక్షుడు మోరే వేణు గోపాల్ రెడ్డి కానిస్టేబుల్స్ కృష్ణా వినోద్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు

అక్షర దర్బార్,మొగుళ్ళపల్లి : కాంగ్రెస్ పార్టీ


శాయంపేట మండల కేంద్రంలో



మొగుళ్లపల్లిలో బహుమతులు అందజేస్తున్న ఎస్సై



చిట్యాల మండల కేంద్రంలో

ఆధ్వర్యంలో ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఇందిరా గాంధీ ఫోటోకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమానికి ఉద్దేశించి కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదరిక నిర్మూలలకు కృషిచేసిన నాయకురాలని భారత దేశ మొదటి మహిళా ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆమె దేశానికి అనేక సేవలు చేశారని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆకుతోట కుమారస్వామి మహమ్మద్ రఫీ క్యాతరాజు రమేష్ నడిగోటి రాము జనార్ధన్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు



# ఎకరాకు రూ.30వేల నష్ట పరిహారం ఇవ్వాలి

### ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్

అక్షర దర్బార్, వరంగల్: మొంథా తుఫాన్‌తో పంటలు దెబ్బతిన్న రైతులకు ఎకరాకు రూ.30వేలు నష్టపరిహారం ఇవ్వాలని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ఓంకార్ భవన్‌లో రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రమేష్ మాట్లాడుతూ, "ప్రభుత్వం అధికారిక లెక్కలు వాస్తవ నష్టానికి దూరంగా ఉన్నాయి. క్షేత్రస్థాయిలో పంటల నష్టం అంచనా వేసి రైతులకు తక్షణ భరోసా ఇవ్వాలి" అన్నారు. నష్టపరిహారం చెల్లింపుతో పాటు పంట రుణాల రీషెడ్యూల్, చెరువులు–రోడ్ల మరమ్మత్తులు, బాధితులకు పునరావాసం కల్పించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మడికొండ రవీందర్ రావు, ఏరుకొండ రాజేందర్, దామెర రాజు,రజిని బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు గ్రామ శాఖ అధ్యక్షులు పల్లె శశిధర్ రెడ్డి, దాసరి తిరుపతి, మాజీ ఎంపిటిసి భూక్య రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్, పుల్లల సదయ్య, ఎండి మోజుద్దీన్, కుంట శ్రీనివాస్ రెడ్డి, దాసరి మహేందర్, ఇస్లావర్ సమ్మయ్య, భూక్య సమ్మయ్య, నీరటి శీను, దాసరపు దేవదాసు, అడగాలి శ్రీనివాస్, తదిరతులు పాల్గొన్నారు.



# మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం

- రాజ్ భవన్ లో కార్యక్రమం
- హాజరైన సీఎం రేవంత్, పలువురు మంత్రులు

అక్షరదర్బార్, హైదరాబాద్: హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో శుక్రవారం మధ్యాహ్నం క్యాబినెట్ మం త్రిగా అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పాల్గొన్నారు. 1963 ఫిబ్రవరి 8న హైదరాబాద్‌లో జన్మించిన అజారుద్దీన్ అబిడ్స్‌లోని ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో పాఠశాల విద్య అభ్యసించారు. నిజాం కాలేజీలో బీకాం చదివారు. మేనమామ దిశానిర్దేశంతో క్రికెట్ వైపు అడుగులు వేశారు. 1984లో అంతర్జాతీయ క్రికెట్‌లో రంగప్రవేశం చేశారు. అజారుద్దీన్ క్రికెటర్‌గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. తొలి మూడు టెస్టుల్లోనూ సెంచరీలతో సంచలనం సృష్టించారు. 1989లో భారత క్రికెట్ జట్టు కెప్టెన్‌గా భాధ్యతలు చేపట్టారు. 16 ఏళ్ల క్రికెట్ కెరీర్‌లో 99 టెస్టులు, 334 వన్డే మ్యాచ్‌లు ఆడారు. అంతర్జాతీయ క్రికెట్‌కు స్వస్తి పలికన తర్వాత ఆయన రాజకీయాల్లోకి వచ్చారు. 2009లో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. అదే సంవత్సరం యూపీలోని మొరాదాబాద్ స్థానం నుంచి ఎంపీగా పోటీ చేసి గెలుపొందారు. 2018లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులయ్యారు.

# మావోయిస్టుల నిర్మూలన సాధ్యం కాదు

- అమిత్ షా కోరిక నెరవరదు
- పార్టీలో నమ్మక ద్రోహులు ఉన్నది వాస్తవమే
- ఆయుధాలు అప్పగించి లొంగిపోయిన వారిని సమర్థించను
- మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ మాజీ సభ్యుడు చంద్రన్న



అక్షరదర్బార్, హైదరాబాద్: భారతదేశంలో మావోయిస్టు పార్టీ నిర్మూలన, మావోయిస్టుల అంతం సాధ్యం కాదని, కేంద్ర హోంమంత్రి అమిత్ షా కోరిక నెరవేరదని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ మాజీ సభ్యుడు పల్లూరి ప్రసాద్‌రావు అలియాస్ చంద్రన్న సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. మావోయిస్టు పార్టీలో కొంతమంది నమ్మక ద్రోహులు ఉన్నారని, పార్టీ చీఫ్ బసవరాజు ఎన్‌కౌంటర్ వెనుక కోవర్ట్ ఆపరేషన్ జరిగిందని ఆరోపించారు. ఛత్తస్‌గఢ్, కేంద్ర ప్రభుత్వాలు చేపట్టిన ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టు పార్టీకి తీవ్రమైన నష్టం జరిగిందని స్పష్టం చేశారు. పార్టీ నుంచి బయటకు వెళ్లిన వారెవరైనా ఆయుధాలను వెంటతీసుకుని మూకుమ్మడిగా లొంగిపోవడాన్ని సమర్థించనని, మల్లోజుల వేణుగోపాల్ ను పరోక్షంగా విమర్శించారు. తాను అనారోగ్య కారణాలతోనే అజ్ఞాతం వీడానని స్పష్టం చేశారు. మావోయిస్టు సిద్ధాంతం ఇంకా తనలో ఉందని వివరించారు. తాను ఎప్పటికీ రాజకీయాల్లోకి రానని తేల్చిచెప్పారు. ఏ పార్టీలో చేరడం లేదని కుండ బద్దలు కొట్టారు. .



# కొక్కిరాల, సుదర్శన్ రెడ్డికి క్యాబినేట్ హోదా

- పౌరసరఫరాల సంస్థ చైర్మన్‌గా కొక్కిరాల
- ప్రభుత్వ సలహాదారుగా సుదర్శన్‌రెడ్డి
- మంత్రులకు ఉండే సదుపాయాలన్నీ వర్తింపు





అక్షరదర్బార్, హైదరాబాద్: మంగత్రి పదవులు వస్తాయని ఆశించి భంగపడిన మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, బోధన్ ఎమ్మెల్యే, పీ సుదర్శన్ రెడ్డికి శుక్రవారం కాంగ్రెస్ ప్రభుత్వం క్యాబినెట్ హోదా కల్పించింది. మంత్రులకు ఉండే అన్ని సదుపాయాలను పీ సుదర్శన్ రెడ్డికి కల్పించనున్నట్లు పేర్కొంది. కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావును రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ గా నియమించింది. పీ సుదర్శన్‌రెడ్డిని ప్రభుత్వ సలహాదారుగా, క్యాబినెట్ సమావేశాలకు ప్రత్యేక ఆహ్వానితుడిగా అవకాశం కల్పించింది.

### - సీరియస్ కార్యకర్త కొక్కిరాల

కొక్కిరాల మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీకి సీరియస్ కార్యకర్తగా, నేతగా కొనసాగుతున్నారు.1999లో పీసీసీ సభ్యుడిగా పదవి దక్కించుకున్నారు. 2022 నుంచి పీసీసీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు.2004 నుంచి 2006 వరకు టీటీడీ బోర్డు సభ్యుడిగా సేవలందించారు. ఇదే సమయంలో ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షుడిగాను కొనసాగారు. 2007 నుంచి 2013 వరకు స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా కొనసాగారు. 2018 నుంచి ఏఐసీసీ సభ్యుడిగా కొనసాగుతున్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎమ్మెల్సీగా పనిచేశారు. 2023లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో మంచిర్యాల నియోజకవర్గం నుంచి పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి నడిపెల్లి దివాకర్‌రావుపై 66,116 ఓట్ల మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిచారు.

### - 36 ఏళ్ల నుంచి పార్టీలో సుదర్శన్ రెడ్డి

పీ సుదర్శన్ రెడ్డి 1989లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదే సంవత్సరం అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 1999 అసెంబ్లీ ఎన్నికల్లో బోధన్ ఎమ్మెల్యేగా గెలిచారు. తర్వాత 2004, 2009 ఎన్నికల్లోనూ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2009లో కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి పదవి దక్కించుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం సిద్ధించిన తర్వాత వరుసగా 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. 2023లో బోధన్ ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచారు.

# రోగుల పట్ల ప్రేమతో మెదలాలి

### డీఎంహెచ్ఓ డా.మధుసూదన్ రావు



అక్షర దర్బార్, చిట్యాల : ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్య సిబ్బంది డాక్టర్లు ప్రేమతో మెదలాలని వారి సమస్యను తెలుసుకొని వైద్యాన్ని అందించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి మధుసూదన్ రావు అన్నారు. శుక్రవారం చిట్యాల మండలంలోని ఒడితల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఇన్‌చార్జ్ ప్రోగ్రాం ఆఫీసర్ (అసంవ్యాధులు) డా. సందీప్, బృందంతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మధు మధుసూదన్ రావు ఆస్పత్రి పరిస్థితులను పరిశీలించారు అనంతరం అసం వ్యాధుల పై సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగింది. అలాగే, ఏఎన్‌ఎంలు అన్ని ఆరోగ్య కార్యక్రమాల్లో చూపుతున్న పనితీరును పరిశీలించి పలు రకాల వ్యాధుల బారిన పడిన వారి పట్ల ఎలా ప్రవర్తించాలని విషయంపై పలు సూచనలు అందించి పరిస్థితిని మరింత మెరుగు పరుచుకోవాలని వారిని కోరారు.

# ఎంపీడీవోకు సన్మానం



అక్షర దర్బార్, నల్లబెల్లి: నల్లబెల్లి ఎంపీడీవోగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన అవినీవాష్‌ను దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు పరికి రత్నం, బట్టు సాంబయ్య మాట్లాడుతూ .. ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిజమైన లబ్ధిదారులకు చేరవేసే విధంగా కృషి చేయాలని ఎంపీడీవోను కోరారు. కార్యక్రమంలో పరికి సూర్యం, సుమన్, ఎల్పీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ అభిదని తదితరులు పాల్గొన్నారు.



# కాకతీయ శిల్ప సంపద అద్భుతం

### - ప్రిన్సిపల్ జిల్లా జడ్జీ రమేష్ బాబు

అక్షరదర్బార్, గణపురం: కాకతీయుల శిల్పసంపద ఎంతో అద్భుతమని, చారిత్రక నిర్మాణాలను భావితరాలకు అందించాలని భూపాలపల్లి ప్రిన్సిపల్ జిల్లా జడ్జి సీహెచ్ చిట్టూరి రమేష్ బాబు అన్నారు. కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆయన స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి నందీశ్వరుడు పూజ అనంతరం స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలు, పూలమాలలను అందజేశారు. అనంతరం కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు, పూలమాలలతో సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. వారి వెంట గణపురం ఎస్ఐ రేఖ అశోక్ ఉన్నారు.

## బైక్ ను ఢీకొట్టిన కారు

- దంపతులకు గాయాలు

అక్షర దర్బార్, పరకాల: పరకాల పట్టణంలోని శుక్రవారం ఎం.ఆర్.రెడ్డి కాలేజీ ప్రాంతంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం చెన్నాపూర్ రూపరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పంచగిరి విజేందర్ దంపతులు పరకాలలో ఒక వివాహ కార్యక్రమానికి ద్విచక్ర వాహనం మీద వస్తున్న క్రమంలో ఎం.ఆర్.రెడ్డి కాలేజ్ దగ్గర అతివేగంగా కారు వచ్చి ఢీకొనడంతో ద్విచక్ర పై ఉన్న దంపతులకు గాయాలు కాగా హాస్పిటల్ కు తరలించడం జరిగింది. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో రాణప్రతాప్ రెడ్డి

అక్షరదర్బార్ ,నర్సంపేట: హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా వరంగల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, జిల్లా నాయకులతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలుపు కోరుతూ ఎర్రగడ్డ డివిజన్ సుల్తాన్ నగర్ లో గడప గడపకు వెళ్లి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.



## నాగుర్ల పరామర్శ

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు మొగుళ్ళపల్లి మండలంలో బాధిత కుటుంబాలను పరామర్శించారు. మేదరమెట్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మల్లారెడ్డి బాపమ్మ పెంతల ఆగమ్మ మృతి చెందగా ఆమె కుటుంబాన్ని పరామర్శించారు. ఇస్సిపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వీర రాఘవులు తల్లి గౌరిశెట్టి వెంకటలక్ష్మి, అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త తంగళ్ళపల్లి సతీష్ అకాల మరణం చెందగా ఇరువురి కుటుంబాలను నాగుర్ల పరామర్శించారు. ఆయన వెంట మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొడారి రమేష్, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు అన్నారెడ్డి, నాయకులు యారా బాల్ రెడ్డి, జైపాల్, రాజిరెడ్డి, సరళ సతీష్, సదానందం, సీతాపతి ఉన్నారు.



## ఆశిరెడ్డిపల్లిలో పెన్షన్ మిస్టరీ...!

### విచారణ ఎప్పుడు..? న్యాయం ఎవరికి..?




అక్షర దర్బార్, టేకుమట్ల: ఆశిరెడ్డిపల్లిలో పెన్షన్ అవకతవకలు ప్రజల్లో చర్చనీయాంశమయ్యాయి. వృద్ధులు నిజమైన లబ్ధిదారులు నెలలుగా పెన్షన్ కోసం ఎదురు చూస్తుంటే, కొందరు అనర్హులు సులభంగా ప్రభుత్వ సాయం పొందుతున్నారన్న ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి.

### విచారణ జరుగుతుందా...?

సంబంధిత శాఖ అధికారుల దృష్టికి విషయం చేరినప్పటికీ, ఇప్పటివరకు పెద్దగా చర్యలు కనిపించకపోవడం ప్రజల్లో ఆవేదనకు కారణమైంది. అయితే ఉన్నతాధికారులు తక్షణమే దర్యాప్తు ఆదేశిస్తే, నకిలీ లబ్ధిదారుల వివరాలు బహిర్గతం అయ్యే అవకాశం ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. సొంత గ్రామంలోనే అన్యాయం జరుగుతోంది, నిజమైన వారికి హక్కు దక్కడం లేదు. అర్హులు కాని వారు డబ్బులు తీసుకుంటున్నారని ఆరోపణలు. పెన్షన్ వివాదం ఇప్పుడు సిస్టమ్ నిష్పాక్షికతకు పరీక్షగా మారింది. విచారణ నిజాయితీగా జరిగితే న్యాయం జరుగుతుంది.లేకుంటే ప్రజల నమ్మకం మళ్లీ చీకటిలో మునిగిపోతుంది.



## వరిపొలంలో నీరు నిలువకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### నడికూడ మండల వ్యవసాయ అధికారి జైసింగ్

అక్షర దర్బార్, పరకాల: చౌటుపర్తి గ్రామ శివారులో అధిక వర్షాలు, వరదల వలన నీటమునిగిన వరి పంటలను మండల వ్యవసాయ అధికారి పోరిక జైసింగ్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వరి పొలాల్లో నీరు నిల్వ లేకుండా కాలువల ద్వారా బయటకు పంపాలని, నేలవారిన కంకులను నీటిలో తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వరి నేలకు ఒరిగినట్లయితే కట్టలుగా కట్టుకోవాలని, కోతకు సమయమున్న పంటలకు 30 గ్రాముల సాఫ్ లేదా స్ప్రింట్ పిచికారీ చేయాలని తెలిపారు. కోతకు సిద్ధమైన పంటలకు 5 శాతం ఉప్పు ద్రావణం పిచికారీ చేసి ధాన్యాన్ని తడవకుండా ఆరబెట్టాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి జనగం ప్రదీప్ మరియు రైతులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో పలిమెల సెక్షన్ ఆఫీసర్ మృతి?

- ఉన్నతాధికారుల ఒత్తిళ్లతోని మృతి చెందినట్లుగా ప్రచారం
- డెడ్ బాడీ పోస్ట్ మార్టం కోసం మహదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు
- ఇది ముమ్మాటికీ ఉన్నతాధికారుల హత్యేనంటూ ప్రజా సంఘాల ఆరోపణ



ఉన్నతాధికారుల ఒత్తిళ్ళతోనే మృతి ?

అక్షరదర్బార్, కాటారం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలంలో ఓ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ అనుమానస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం మంచిర్యాల జిల్లాకు చెందిన మొ॥రం జమీల్ షా(55) గత కొన్నేళ్లుగా పలిమెల మండలంలో ఫారెస్ట్ సెక్షన్ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. అయితే యథావిధిగా తన విధులు ముగించుకున్న జమీల్ షా కార్యాలయ కాంప్లెక్స్ లోని ఓ గదిలో గురువారం రాత్రి నిద్రపోయాడు. తెల్లవారిన జమీల్ షా నిద్రలేవక పోవడంతో గమనించిన తోటి ఉద్యోగులు నిద్రలేపేందుకు ఎంత ప్రయత్నించిన చలనం లేకపోవడంతో అనుమానం వచ్చి పోలీసులు, ఉన్నతాధికారులకు సమాచారమివ్వగా అక్కడికి చేరుకున్న పోలీసులు జమీల్ షా అప్పటికే మృతి చెందినట్లుగా నిర్ధారించారు. జమీల్ షా కు భార్య రాధ, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.

పలిమెల మండలంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గా విధులు నిర్వర్తిస్తున్న జమీల్ షా కు ఉన్నతాధికారుల నుండి తీవ్రమైన వేధింపులు ఉన్నట్లుగా తోటి ఉద్యోగులు చర్చించుకోవడం గమనార్హం. చీటికిమాటికి తనను ఉన్నతాధికారులు ఒత్తిళ్లకు గురిచేస్తూ తీవ్ర ఇబ్బందులు పెడుతున్నట్లుగా జమీల్ షా సహచర ఉద్యోగులతో వాపోయేవాడని సమాచారం. గతంలో చేయని తప్పు కి సైతం పెనాల్టీ పేరుతో ఉన్నతాధికారులు డబ్బులు వసూళ్లు చేసారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం తెల్లవారుజామున జమీల్ షా మృతి చెందడం పట్ల పలు అనుమానాలు అందరిలో వ్యక్తమవుతున్నాయి. ఉన్నతాధికారుల వేధింపుల వల్లనే జమీల్షా మృతి చెందాడని ప్రజా సంఘాల నాయకులు భూపాలపల్లి డిఎఫ్ఓ నవీన్ ఎదుట బైటాయించి ధర్నా చేశారు. పోస్టుమార్టం తదనంతరం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బాలాజీ టెక్నో స్కూల్ లో ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం

అక్షర దర్బార్, నర్సంపేట: మండలంలోని లక్నేపల్లి గ్రామంలో ఉన్న బాలాజీ టెక్నో స్కూల్లో శుక్రవారం జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎన్‌సీసీ 10వ బెటాలియన్ ఆదేశాల మేరకు ఎన్సీసీ థర్డ్ ఆఫీసర్ ఎం.డి. రియాజుద్దీన్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ప్రిన్సిపాల్ పి. రాజేంద్ర ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ — "భారతదేశంలో విభిన్న మతాలు, భాషలు, సంస్కృతుల మధ్య ఐక్యత, సోదరభావం పెంపొందించుకోవడమే ఈ దినోత్సవం ఉద్దేశ్యం" అని తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకుని దేశ సమైక్యతకు ప్రతీకగా ఈ దినోత్సవం జరుపుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ క్యాడెట్లు జాతీయ ఐక్యతా దినోత్సవానికి సంబంధించిన చార్టులు ప్రదర్శించగా, రియాజుద్దీన్ వారి చేత ప్రతిజ్ఞ చేయించారు.






## ఆర్టీసీ డిపోలో విజిలెన్స్ వారోత్సవాలు

నర్సంపేట, అక్షర దర్బార్: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) నర్సంపేట డిపోలో డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ ఆధ్వర్యంలో విజిలెన్స్ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ, ఆర్టీసీలో అవకతవకలకు చోటు చేసుకోకుండా, సిబ్బంది సక్రమంగా విధులు నిర్వర్తించేలా కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆర్టీసీ చరిత్రలో తొలిసారిగా విజిలెన్స్ వారోత్సవాలకు శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. అనంతరం ఉద్యోగులతో విజిలెన్స్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డిపో సెక్యూరిటీ హెడ్ వీరారెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్, గ్యారేజ్ సిబ్బంది, డిపో సూపర్వైజర్లు, సెక్యూరిటీ విభాగం గోవర్ధన్ పాల్గొన్నారు.



## 'రైతులకు రూ.50 వేల నష్టపరిహారం చెల్లించాలి'

అక్షర దర్బార్, చిట్యాల : భారీ వర్షాల వల్ల పంటలు దెబ్బతిన్న రైతులకు ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారం ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. చిట్యాల మాజీ జెడ్పీటీసీ గొర్రె సాగర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ బృందం మొరంచ, చాలివాగు పరివాహక ప్రాంతాలు, చైన్‌పాక, వెంచరమి గ్రామ శివార్లలో పంట నష్టాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, "వరి, పత్తి పంటలు పూర్తిగా నష్టపోయాయి. ప్రభుత్వం వెంటనే సర్వే చేయించి ఎకరాకు రూ.50 వేల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మడికొండ రవీందర్ రావు, ఏరుకొండ రాజేందర్, దామెర రాజు, రజిని, పల్లె శశిధర్ రెడ్డి, దాసరి తిరుపతి, భూక్య రాజు, మోహన్, పుల్లల సదయ్య, ఎం.డి. మోజుద్దీన్, కుంట శ్రీనివాస్ రెడ్డి, దాసరి మహేందర్, ఇస్లావత్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.




# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్ విప్లవంలో భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

## ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!

# మీ నమ్మకమే మా బలం!

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI N0.TELTEL/2022/81915